Barcode - 5010010086098
Title - gaanaamrxtamu
Subject - Literature
Author - neiti veinkatasubbaraayashaastrulu
Language - Telugu
Pages - 32
Publication Year - 1897
Creator - Fast DLI Downloader
https://github.com/cancerian0684/dli-downloader
Barcode EAN.UCC-13

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము
విభాగము 12

# GANAMRITAM.

# గానామృతము.

BY

Sree Raja Mantripragada

**BHUJANGA RAO, BAHADUR,**

[illegible]ndar Ellore.

INTROD ...

NAND ... I RAU.

19
19

శ్రీరస్తు.

శ్రీమన్మహాదేవసేవార్జిత విభుత్వ

సాహిత్యసౌహిత్యసత్కవిత్వభాసి

రాజా మంత్రిప్రగడ భుజంగరావ్

బహద్దర్ జమీందారువారిచేత

రసభావయుతముగ

రచియింపఁబడిన

యీ

# గానామృతం

బను

గానచిత్రప్రబంధము

గుంటూరు కాలేజి ప్రధానపండితులును

వివిధార్థనిరూపణతత్వనిరతచిత్తులునగు

నేతి-వేంకటసుబ్బరాయశాస్త్రులవారి

ప్రతిష్ఠచేత

శోధితమయి

సుగుణశోభితమగు రీతి

ముద్రితమయి

చెన్నపురిని

"వైజయంతి" ముద్రాశాలయందు

శ్రీదుర్ముఖిపౌషశుద్ధనవమిఁ

బ్రచురమయ్యె.

1897.

[పంచపాది సీసపద్యము]

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము.
విభాగము ... లలితకళలు ...
విభాగ సంఖ్య ... [illegible]-4 ...

# ఉపోద్ఘాతము.

---

ఆర్యవర్యులారా!

సకలలోకములకుఁ దల్లియగు శ్రుతిసతీమతల్లి భయభయభ్రాన్తస్వాన్తులయిన తనపిల్లలనెల్లరఁ గరుణాకటాక్షమున రక్షింపఁగోరి వారివారి యధికారమునకుఁ దగువిధముగా ననేకముఖంబుల నిరతిశయానన్దకన్దమగు మోక్షమునకు సాక్షాత్సాధనమగు జ్ఞానయోగంబును బరంపరాసాధనంబులగు కర్మయోగభక్తియోగంబులును బరమాదరంబున నుపదేశించుచున్నది. అందువలన మనుజులందఱును దమకు రుచించిన మార్గముల నవలంబించి యపవర్గమున కభిముఖులయి మెల్లంగుట కవకాశము కల్గుచున్నది. భూతలంబునఁ గేవలజ్ఞానయోగులైన యుత్తమాధికారులు కోటికొక్కరు నూటికొక్కరుగానుందురు. తక్కినవారందఱును మధ్యమాధికారులుగాను మందాధికారులుగానుందురు. కావున వారికిఁ గర్మయోగ భక్తియోగములే ప్రధానంబులయి చూపట్టుచున్నవి. అందునుఁ గలియందలి మానవులనేకులు కేవలము మందాధికారులు గావున వారికి ముక్తిసాధనములలోని భక్తియోగమే ప్రధానభూతంబయి కానంబడుచున్నది. పరమార్థంబగు పరతత్త్వంబు నిరుపాధికంబయ్యును సోపాధికంబుగాఁ దక్కమఱియొక్కవిధముగా నారాధింప నశక్యంబగుటంబట్టి భక్తియోగాసక్తిగల కొందఱు నామధేయరూపధేయ మయంబులయి శుభవిధాయకములయిన యుపాధుల నాధారముగఁజేసికొని హరిహరాది దివ్యమూర్తులను భవ్యవచనరచనల సంగీతభంగి ననుసరించి యంతరంగ బహిరంగంబుల నుతించుచు సేవించుచున్నారు. సామవేద నిదానంబై నామరూపాత్మక సప్తవిధ స్వరవర్ణస్వరూపంబగు గానంబు వీణాదిసాధనముఖంబుల వర్తిల్లుచు మార్తాండమండలాంతర్వర్తియగు శ్రీమ

స్నారాయణుం బ్రతిపాదించుచున్నది యని యుపనిషద్వాణి జ్ఞానధనుల యుల్లములకుఁ దేటతెల్లముగాఁ దెల్పుచున్నది. మోక్షాపేక్షగల మానవుండభిమానము మాని శ్రీకృష్ణాభిధానుభగవానుఁ జిత్రచరిత్రసూచక చిత్రగానంబుల వినుతింపవలయునని భాగవతము "గాయన్విలజ్జోవిచరేదసంగ" అను వచనముచేఁ దెల్పుచున్నది. పశుశిశుసామాన్యమునకే చిత్తమునందు సత్వవృత్తింబాదుకొల్పు సంగీతవిశేషంబు భగవద్ధ్యానపరాయత్తులగు వారిచిత్తముల సత్వవృత్తింబాదుకొల్పుట యొకవింతకాదు. పూర్వోక్తమగు నట్టిపరమేశ్వరారాధనంబున మునుమున్ను బాహ్యాలంబనము లేక యంతరాలంబనము చేకూరనేరదు కావున నారంభములకు బాహ్యారాధనంబే ప్రధానభూతంబయి కానంబడుచున్నది. ఆ యంతరంగబహిరంగోపాసనలఁ జేయునపుడు వైరాగ్యభాగ్యముగల భక్తులు శాంతరసప్రధానగానపదరచనలఁ బ్రశాంతమగు పరమేశ్వరస్వరూపము నారాధించుచున్నారు: రాగాయత్తచిత్తులగు వారు శృంగారరసప్రధానములయిన సంగీతవచనంబులచే వల్లవీవిలాసపముల్లాసము నభినయించు శ్రీకృష్ణభగవానుని జగన్మోహనదివ్యరూపమును నుతించుచు సేవించుచున్నారు. అట్టియుపాసన చూపట్టనిచో రాగాభిభూతచేతస్కుల యుల్లంబులు పల్లవించి దైవంబనుమాటయేని పాటింప నేర్చునో కో! రాగముతో దైవగానము పలిపిననయ్యది తదధిష్ఠానప్రభావముచే నేనాఁటికేని దైవనిష్ఠను సమకూర్పకమానదు. అగ్ని నాశ్రయించిన యయఃపిండంబునదాహకతాశక్తి కలుగకమానునా! ఇక్కాలమున నెక్కడఁ జూచినం బెక్కండ్రు రాగద్వేషాది దోషదూషిత చేతస్కులే గావున నట్టివారికి భక్తిరుచిచూపుట కది పరమయుక్తియని చెప్పనొప్పును. ఇమ్మాట చక్కఁగావిచారింపని వారిమానసమునకు వెక్కసముగాఁ దోఁచిన నది యుపాధిదోషముగాని వస్తుదోషముకానేరదు. తత్త్వజ్ఞానఘనులగు మహనీయుల శ్రోత్రంబులకు శృంగారచరిత్రంబులును బరమార్థప్రతిపాదకములయి తోఁచుంగావునఁ దాదృశరసప్రతిపాదకగానవిశేషంబు పామరులకే యుపకారముగాని ప్రాజ్ఞులకుపకారము కాదన

నియమంబులేదు. మున్ను పరమభక్తాగ్రేసరులగు శ్రీనారాయణతీర్థస్వాముల వారు శ్రీకృష్ణభగవానుల శృంగారరసభరితసంగీతములతోఁ 'కృష్ణలీలాతరంగిణి' యను గ్రంథమురచించి యనేకముఖంబుల స్తుతించి సగుణబ్రహ్మసాక్షాత్కారముఁ గాంచి తత్త్వనిష్ఠాగరిష్ఠులై జీవన్ముక్తులయి తరువాత విదేహముక్తిఁజెందలేదా! వారిజ్ఞానసంపదకాసగుణోపాసన రవంతయే నంతరాయము కలుఁగఁజేయనేర్చెనా! ఆగ్రంథాంతంబున నుపనిషద్రహస్యముల సంగీతరూపముగాఁ బ్రచురపఱుచుటయే వారిజ్ఞానవైరాగ్యభాగ్యము సూచించుచున్నది. శ్రీజయదేవకవీంద్రుఁడు శ్రీకృష్ణుని శృంగారచరిత్రమును శ్రోత్రపేయముగా "గీతగోవింద" మను పేరిట రచించి యనేకవిధంబుల నారాధించి జ్ఞానధనుఁడై యుపనిషద్రహస్యములఁ గొల్లఁగా వెల్లడిచేయుచుఁ "ప్రబోధచంద్రోదయ" మను వేదాంత నాటకంబు రచించి తనయంతేవాసినుద్ధరించి బ్రహ్మభావంబు సంపాదింపలేదా! అట్టిగ్రంథంబులమ్మహనీయుల కుపకారమ్ములు కాకపోయెనా! భగవదుపాసన యేవిధమైనగానైన నుపకారముచేయకమానదు. ఇట్టియభిప్రాయంబు మనంబునం బెట్టియే శ్రీమహారాజరాజశ్రీ శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దరు జమీందారుగారు శృంగారరసప్రచురముగా నీ "గానామృత" మను గ్రంథమును రచించినారు. వారును శాంతరసప్రధానత్వము సూచింపఁదలంచియే యుపక్రమోపసంహారములయందుఁ దత్త్వప్రతిపాదకంబులగు నుతివచనంబుల రచించినారు. శ్రీవారు గోదావరీమండలస్థమగు నేలూరునందునివాసమేర్పఱుచుకొని, లక్కవరము, బయ్యనగూడెము, బిళ్లుమిల్లి, వెల్ల, మున్నగు ప్రదేశముల నేలుచు, పతతము శివాసక్తింబ్రతమాల నల్పుచు నిగర్వశిరోమణియు, సరసులునై, యాంగ్లభాషాయోషామణింజేరఁదీసి మిక్కిలి గౌరవనీయులుగా నెన్నఁదగియున్నారు. (1) మార్కండేయశతకము (2) శ్రీహరిశతకము (3) ఈశ్వరశతకమునను శతకత్రయమును, పిదప 'నలనాటకము'ను, రచించిరి. ఇప్పుడు 'శృంగారరస వాహిని' యను పేర నొక నూతనప్రబంధమును రచించుచున్నారు. ప్రస్తుత

కాలానుగుణ్యముగా వచనప్రబంధముల వ్రాయ నుద్యుక్తులై యున్నారు. వీరి సర్వకార్యములఁ జక్కఁ జేయుచు, ఆంధ్రభాషను వృద్ధిపొందించు మార్గముల నెన్నోఁ జూప్పుచు, పరమేశ్వరుండు వీరికి దీర్ఘాయు వొసంగుఁగాత! గుణగ్రహణ పరాయణులగు సుధీవరేణ్యులారా! తమరపరభారతీమూర్తులరగుటంబట్టి యీ పుస్తకంబున విస్తరిల్లియున్న చిలుకపలుకులవలన నెంతయు సంతరింతురుగాక. మఱియుం దమరు విబుధశిఖామణులగుటంజేసి యీ భుజంగరాయకళానిధివలన జనించిన యీ గానామృతముం జదివిచూచి పరితృప్తివహించి నా యిప్పలుకులఁ గుప్పలుకుప్పలుగా నుప్పతిల్లునున్న తప్పులన్ని యుక్షమించి కటాక్షింపవలయు నని ప్రార్థించుచున్నాఁడను.

ఇట్లు భవద్విధేయుఁడు,

నందిరాజు - చలపతిరావు.

శ్రీ

# కృతినాథస్తుతి.

---

శ్లోకము.

శ్రీమద్ధ్యాయామిమిథ్యాచకచకవిరచద్వైచిత్ర్యసత్యస్వరూపమ్।
హృద్యంసన్మౌనివేద్యంశ్రుతిమహితసతీభాగ్యసౌభాగ్యకన్దమ్।
సిద్ధంసర్వానువిద్ధంపరమశివమయంభవ్యదివ్యప్రకాశమ్।
మార్కండేయేశ్వరాఖ్యంనతజనసుఖదంభాగధేయంమదీయమ్॥

శ్రీరస్తు.

# గానామృతము.

శ్రీమార్కండేయస్వామినేనమః.

## శ్రీకృష్ణస్తుతి

ఉ॥ శ్రీవిలసిల్లునేవిభుని - చిత్రచరిత్రలనెల్లఁదత్త్వవి
ద్యావిశదాత్ములౌమునిజ - నాధిపులౌపనిషద్వచస్యముల్।
వావినచేసిచేసియుష - వర్గనిరర్గళపూజ్యరాజ్యల।
శ్రీవిభవంబుఁదాల్తురల - కృష్ణుఁబరాత్మునవిన్భజించెదన్॥

---

## కృష్ణస్తుతి.

3· జంఝూటిరాగము· ఆదితాళము.

పల్లవి శ్రీలామునిజన-పాలా భవ భయ
వేల్యానతిసుర-పాలా సుశీలా॥

2 రామాకలుషవి-రామాజగదభి
రామాఘనసుఖ-ధామా సుధామా॥ శ్రీలా॥

3. ధీరామహిమగ-భీరామహితవి
చారాగదవన-సారావతారా। శ్రీలా॥

4. గోపాలకకుల-దీపాయితఖిల
పాపాసురహర-చాపాధిరోపా॥

5. శృంగారసురుచి-రాంగా సరసభు
జంగాధిప సద-పాంగానుసంగా॥

---

## సరస్వతిప్రార్థన.

### 4. హిందుస్థాని కాపీరాగము. ఆదితాళము.

పల్లవి. నలువరాణి-వాణీ-అలినీలవేణి॥

1. సురుచిరవాణీ-భరణపగాణీ
సరసిజపాణీ-పరమపురాణీ॥

2. వరగణపేటీ-దురితకవాటీ
యురిగిరికోటీ-హరశతకోటీ॥

3. శ్రుతిశతభూషా-శ్రుతిహితభాషా
నతకృతపోషా-శ్రితనుతవేషా॥

4. విమలచరిత్రా-కుమతిలవిత్రా
కమలసునేత్రా-సుమసమగాత్రా॥

5. వినుతశుభాంగా-మనుఘనరంగా
వినతభుజంగా-వనసదపాంగా॥

---

## శివప్రార్థన.

### 5. హిందుస్థాని కాపీరాగము: ఆదితాళము.

పల్లవి. శివదైవమేవసేవే॥

1. మణిచయఘృణిమయఫణిదివ్యభవ్యకరణమ్॥ శివ॥
2. రణజయచణశయగణనమ్యరమ్యచరణమ్॥ శివ॥
3. నుతిపరమతిసురపతిపూజ్యరాజ్యభరణమ్॥ శివ॥
4. హతమనుగతదనుసుతసర్వగర్వహరణమ్॥ శివ॥
5. శుభకరమిభహరమభయాత్మకాత్మకిరణమ్॥ శివ॥
6. త్రిభువనవిభుమినసుభుజంగశృంగశరణమ్॥ శివ॥

---

## గణపతిప్రార్థన.

### 5. జంఝూటిరాగము. ఆదితాళము.

పల్లవి. శరణురా గణ రాజరారా
పరా వరా పరాకురా॥

1. నతజనపోషా-హతఘనదోషా
శ్రుతిభాషా-నుతవేషా॥ శరణు॥

2. చరణసరోజాఽ-భిరమణపూజా
కర రాజాఽ-మరభూజా॥ శరణు॥

3. దురితలవిత్రా-పరమపవిత్రా
సురమిత్రా-హరపుత్రా॥ శరణు॥

4. అనుపమవిద్యా-ధనమునిహృద్యా
యనవద్యాఽ-యనవేద్యా॥ శరణు॥

5. పరమభుజంగాఽ-దరసుభుజంగా
భరణాంగా-పరభంగా॥ శరణు॥

# గానామృతము.

## స్వరసాహిత్యములు.

### 7. బిళాహరిరాగము: ఆదితాళము.

గాపాధప మగరిగరిస సధసారి-
బాలామణి బిగికవుఁగిలి విడఁజాలి-
గారిసాస నిధసరి గాపా-
జాలిమాలి కనుఁగొనవేరా! -
ధపధాసా-రిసరీగా-
వినవౌరా! - యనువౌరా!
మగరి సనిధపమగరి॥
కినుక యిటుచనునఁటర॥

1 ధపమగరీ-పమగరిసా-
నతియనెరా-గతియనెరా-
నిధసరిగపధ సాని-
సతి, కుటిల గతి నీకు-
ధగరీ సనిధప మగరి॥
వ్రతమా ? మదికలుగదుర ?॥

2. గగరిగాస-రిరిసనీధ-ససరిరి-
బెదరువారి-పొదలమారి-పరుగిడు-
గగపమాగ-గరిగగధపధా-
సుదతిఁజేరి-మదనుఁడదయుఁడై-
గగపధాప-ధధసనీధ-గరిసరి-
మదముమీటి-మొదనుమారి-తెలియదు-

సనని ధాప-ధధపపామ-గరిసరి॥ గాపా॥

ప్రవర మేటి-పదనునూరి-గురియిడె॥ బాలా॥

3. ధాపమగగపా-ధపా-

మంగళమిఁకనం-గనం-

మగరిగారిసనిధరీ-గరీ సనిధపా-ధస-

గన,భుజంగశయభుజం-గపుంగవశుభం-కర-

పధ సరిసారిస

యశులపురంగట,-

సరిగప గాధప-

చిలుకలచెంగట,-

పమగరి గాధపసా-

కొలఁకులముంగిటఁ,దా-

సరీరి-సగాగ-

వలంగి-వలంగి,

సరీరి-సనీని

తలంగి-తొలంగి,

ధపాప-మగాగ-

మలంగి-మెలంగి,-

రిసారి-గపా-

కలంగె-నురా -

ధపమగరిసా-గరిసనిధపా-

మరులుకొనెరా-మరతుఁజను రా!-

ససా-పపా-సపా-ససారీ॥ గాపా॥

పరా-కురా-బిరా-నరారా॥ బాలా॥

# స్వరసాహిత్యములు.

---

## 8. హిందుస్థాని కాఫీరాగము రూపకతాళము.

స్వ॥ సా ని ధ నీపమ గారి సా-
సా॥ సా ర స లోచన వే చె రా-
స్వ॥ నీ గారి మాపా నిని॥ సానిధ॥
సా॥ వే మారు నీ రాకకు॥ సారస॥

1. సారి గరిసనిధనీ-పాధ నిసనిపమగా
కోరి వలచినదిరా-మారు సతికిఁబ్రతి రా
రీ గమ గరిసనిసా-నీసరి గరిసారిమపని॥ సానిధ॥
చేరికవుగలిడరా-యేరిని మదిగోరుచెలి॥ సారస॥

2. మాపమ గరిసరి గమపమా-
రాజ వ దనయెదనువలరా-
పధనిసపసనిని పమా-
జుముదముకదురశర రా-
ప ని స రి గ రి స ని ప మా-
జిఁబఋప బెవ రి ని జ రా-
గరిసని పనిసరి గ మా-
జవని ని నుశరణ నెగా-
గరిగ మా-నిధప మా-
జగతి రా-జగతి రా-
సనిపమ గ రి మ సని॥ సానిధ॥
జనవర మనపవుర॥ స[illegible]స॥

3. సా రి గ మ రి గ స గ రి-

ఆమగువ నగవు మొగ-

స ని ప స ని ప మరి గమ గరి-

మల క లువ లచెలి గెలిచెడు-

సా ని ప-

నా చె లి-

రి గ మరి మపని మప ని ధ ని-

సొగ సుఁగ నులుతొఁగ ల మిగులు-

స సా రి గ రి స ని నీ-

మ రా ళి గ మ న సు మా-

ప పా ధ ని ధ ప మ గా-

య రా శి చి కు ర సు మా-

రి రీ గ మగరి ని సా-

వ రాల తరువు సుమా-

ని నీ ప ని సగరీ మప ని స రిగని సరిప నిసమపని-

క డా ని మి సి మిడాల్ దె లుపు బ లుపుజిగిబిగిఁగొనుచనులు-

సని పమ గరిమ ప ని ధ ని స-

ప సి డి క డ వ లఁ దె గ డె డుర-

రి గ మ సా-

క లి కి రా-

ధ ని స పా-

చి లు క రా-

రి గ మ సా-

న త భు జం-

రి మ ప ని ధ ని॥ సానిధ॥

గ పతి వినుత॥ సారస॥

---

9. కల్యాణిరాగము: ఆదితాళము.

స్వ॥ సా ని ధ రి స ని ధ ప మ గ మపదా-

సా మి చె లి ని ను వ ల చి పి లి చె రా-

రి స ని ధ ప మ - గ మ ప ధ ని॥ సాని॥

స మ య మి ది య - స కిఁ గ లి యు॥ సామి॥

సా రి గ మ ప మ ధ -- ని ద ప మ ద-

ఆ మెలఁతె కలఁతె-క ల నినుఁగని-

ధ గ రి స ని ద-రి స ని ద ని॥

క లి య-గఁ జ ని-యు లి కి ప డు॥ సామి॥

1. మా ప ద ప మ-ప ద ప మ గ మ ప ద ని ద-

ఆ ప డఁ తు క-యొ డ లి యె డు పు న డ కు

ద ని స రి స ని ద ప మ ప ద-

వ డు పుఁ దొ డ ల బె డఁ గుఁ గ న-

గ మ ప ద ని ద-ప మ గ మ ప ద-

జ డ వ డు గు లు-నె డ ద లు క డు-

ధ ని స రి స ని ద ప ద ని॥ సాని॥

స డ ల సు డి వ డు దురర॥ సామి॥

2. పా మ ద ప మ గ రి-

ని క్కు- చ ను లె ప యి-

గా మ రి గ మ గ రి-

నొ క్కు- లు ప ఱ చు చు-

సా రి ని స గ గ రి-

చె క్కి లి ప లు మ ఱు-

సా ని ద ని స గ రి-

నొ క్కు చు వ ల పు ల-

పామ-దాప-సాని-రీస-

హాళిఁ-జాలి-కేళిఁ-దేలి-

గ రి సని-రి స ని ద-

కి ల కి ల-న గ వు లఁ-

స ని ద ప-మ ప ద ని॥ సాని॥

గొలుపుచు-సొ గి య ర॥ సామి॥

3. సా ని ధ ని స ని ద పా మ గ రి సా-

అంగ జుఁడు గ న య ముం గొ న య ముం-

ధ ని స రి గ మా ప ద ని-

గొ లి పె ర భు జం గ న ర-

పా మదప మ గ-

పుం గ వ వ ర ద-

రీ గ మ గ రి గ-పా ధ ని స రి గ-

తా ళఁ గ ల దు ర-వే ళఁ గ డ ప క-

సా గ మా ద ని॥ సాని॥

లీ ల నే ల ర॥ సామి॥

---

## 10. వసంతరాగము ఆదితాళము.

స్వ॥ సా ని ధ మా గ గ మా-గ మ ధా ద ని॥ సాని॥

చా న.రా వే చ న వే-స కి పా లి కి॥ చాన॥

# గానామృతము.

1. సా రి గ రి స ని ధ నీ-
మా న ము వ ల దిఁ క నా-
ధా ధ ని ధ మ గ రి గా-
మా న ము వి డఁ ద గు నా-
స ని ధ ని ధ మ ధ ని॥ సాని॥
మ న వి వి ను మ న వె॥ చాన॥

2. మా గ మ ధ మ గ రి స ని స రి గా-
ఆ మ గు వ బి గు వు చ నుఁ గ వ బల్-
గ రి మ గ ధ మ గ రి స రి-
సొగసుఁ గఁగ నె ద బి గి-
మ మా గ రి స ధ ధా మ గ మ-
త టా లు న నె ప టా లు మ ను-
నినీధ-ససాని-ధనీధ-మధామ-
తుటారి-మిటారి-నటారి- క టా రి-
గ మ ధ ని॥ సాని॥
యగు బలె॥! చాన॥

3. సా ని ధ ని స రి గ రి స ని ద ని ధా-
ఆ క లి కి చి లు క ల కొ లి కి సు మా-
గ రి స-ని ధ ని-ధ మ ధ-
వ ల పు-గె లు పుఁ-గొనఁగః
ని సా రి గ రి స-నీ స రి స ని ధా-
శ లూ రఁ గ ఁ సి-నీ ప ను పు ను దా-
రి స ని ధా - గ రి స దా -
న య ము గా-భ య ము గాఁ-

ని స రి సా ద ధ ని ని-

గో ను భు జం గ వి ను తు-

ప స రి గ రి స- ని స రి రి స ని-

ర తు ల కృ తు ల-న తు ల గ తు ల-

ధ ని ధ మ-గ రి స స-

న నఁ గి యుఁ-బె నఁ గి యు-

ని ధ మ గ మ ధ ని॥ సాని॥

మ ను పఁ దె లు ప వె॥ చాన॥

---

## కృష్ణలీల.

### II. శంకరాభరణరాగము: అటతాళము.

పల్లవి॥ బంగారుతండ్రియఁటే - యశోదానీ - పట్టి కొంటెకాడఁటే॥

1. అంగనరో! యెంత-వంగనాచి వెనీవు-
ముంగిట నేనాడు-బంగరు కెంపుల-
బొంగరములు కన్నా-అంగఁజేసి పైట-
కొంగునరవి కెమ-ఱుంగనడాచితె!-
దొంగతనము నె-ఱింగినాఁడన-
సంగునకుఁ దెలు-పంగల, నవియు-
సంగుమనియు-ప్పొంగుచునులకె-
చెంగునంగొని-భంగపఱచెను॥ బంగారు॥

2. ఎట్టివాఁడో నీదు-పట్టిచూడవమ్మ-
యెట్టు సైతునమ్మా-
పట్టపగలందఱి-యెట్టయెదుట నెక్కి-

చిట్టిపూలబంతి-కట్టి నాపయినై చి-
కుట్టఁగుట్టినదె-గట్టి తేలునీదు-
కట్టుచీరెదూరె-నెట్టులోర్తు ! యని-
యట్టెపైఁబడి-పుట్టమూడిచి-
బిట్టుకౌఁగిటఁ-జుట్టికుచములఁ-
బట్టి, బయలున-నిట్టనిలువుగఁ-
బెట్టినవ్వుచుఁ-దట్టెచేతుల॥ బంగారు॥

3. బిత్తరి ! నీవెంత-యెత్తోకాంతునని-
హత్తికౌఁగిటనొత్తెనే॥
అత్తఱిచూచిమా-యత్తగారుకోప-
మెత్తియౌర ! యోరి ! -మత్తడంతునన్నఁ-
బెత్తనంబునీకు-సత్తువలేదునీ-
చిత్తమురీతికే-లెత్తిసల్పువాఁడ-
గుత్తకొనినీ-మత్తకాశిని-
క్రొత్తగుబ్బల-మత్తడంచెద-
తత్తధిమితధి-తత్తయనిన-
నెత్తికొనిపలు-గెత్తియాడెనె॥ బంగారు॥

4. దండను నానాథుఁ-డుండఁగా వాతెఱ-
గండివడనొక్కెనే॥
దుండగీఁడువాఁడె-వండురా ? యనఁజనుఁ-
గొండలనడుమ-నుండినూగారను-
నొండు నెపమునరా-నుండురాహువుచేర-
కుండఁగ ముఖశశి-మండలముననధర-

కుండమునఁగడు-నిండినసుధకు-
గండిచేసితి-వండఁబాపితిఁ-
గొండెమా ? యిది-రంతుభుజగవి-
ఖండుతీరుచుఁ-గొండుతగవనె॥ బంగారు॥

---

## కీర్తనములు.

---

### 12. కన్నడరాగము: ఆదితాళము. 4

పల్లవి॥ రారామా చెలినేలరా-లేచి-రారామాచెలి॥
మేరా-నీకిదిమంచిదేరా-వేకువయయ్యెలేరా-
లోకులునవ్వెపోరా-రారాచెలినేలరా॥

1. మల్లి-విరులఁజాలవెల్లి-విరియఁగఁబాన్పుఁజల్లి-
కురుల జడలల్లి-సిరులవిలసిల్లి-త్రుల్లినదిర॥ రారా॥
2. సొక్కి-మారునిధాకఁజిక్కి-యూరనికాకస్రుక్కి-
తీరనిమోహమెక్కి-నేరమునైపత్రమొక్కి-దక్కితిననె॥ రా॥
3. మేని-మెఱుఁగులఁజాలఁబైని-మెఱయఁగఁజేయుదాని-
మెఱపులమోసపోని-తెఱఁగునుగానవేని-హానియౌననె॥రా
4. మేల ?-చనవుతడవేల ? కినుకకిదివేళ ?
విను భుజగపాల !-ఘనులకిదివాల ?-పోలదుర॥ రారా॥

---

### 13. హిందుస్థాని కాఫీరాగము. అటతాళము.

పల్లవి॥ మేలమా ?-సామీ ! యేమిర-మేలమా ?
తాళఁజాలదు బాలరా-మరు-

కేళిఁగూడఁగ వేళ రా-తడ-
వేలచేసెదు గోలరా-నీ
లీలనైననుఁదేటి చూడవు॥ మేలమా॥

1. పంతమా? -సామీ! దానితోఁ-బంతమా?
చెంతఁజేరవు కోపమా? -యిసు -
మంతఁజూడవు శాపమా? -యల-
కంతుఁడే చెర పాపమా! -యా
యింతినీకయి యెంతసొక్కెర॥ మేలమా॥

2. మాటరా-సామీ! నీకు-మాటరా॥
సాటిదానితోఁగూటమా? -నీ-
పాటివారికివాటమా? యా-
బోటికై యారాటమా-హా!
నూటికాదది మేటివారికి॥ మేలమా॥

3. యంత్రమా? సామీ! యేమిగ?-యంత్రమా?
మంత్రిప్రగడ కులేంద్రుఁడు-కవి-
తంత్రపరమానందుఁడు-స
న్మంత్రియా భుజగేంద్రుఁడీనీ-
మంత్రమెఱిఁగెనుదంత్ర మేలర? మేలమా॥

---

## 14. ఆనంద భైరవి రాగము: అట తాళము.

పల్లవి॥ మ్రొక్కెద-స్వామినీకు-మ్రొక్కెద॥

1. రేపురమ్మని మాపురమ్మని-తేపతేపకుఁద్రిప్పఁబోకుర।
కాపురముఁబాసితినినీకై-యాపఁజాలరమారుబారిని మ్రొ॥

2. నిబ్బరంబుగ నాదు బిగిచను-గుబ్బలంగొని కౌఁగిలింపర।
గొబ్బుననునబ్బబ్బ! యీమరు-దెబ్బలకు నే నోర్వఁజాలర।॥మో
3. మల్లెలును విరిజాజి పూవులు-కొల్లఁగాఁ దెప్పించియుంచితి।
నుల్లమిఁక రంజిల్ల నాపై-చల్లి పోవరకాముతాపము॥మొక్క
4. చాలుఁజాలు భుజంగరావటు-చాలఁగా నిను సన్నుతించిన।
జాలమిటు సేయంగనౌర-యేలరా యీకోప మేలర?॥ ॥మో॥

---

## 15. శుద్ధతోడిరాగము: ఆదితాళము.

పల్లవి॥ ఆపలేని మోహ మేమిరా-సామిగ నాపై॥ ఆప॥
1. రేపటికి మాపటికిఁ-గోప మేలదానితోడ।
నాప లేక దాని పొందు-నమృతపుసార మొందు॥ ఆప॥
2. మనసుతీర నొక్కసారి-మారుకేళిఁగూడుమని।
మనవి చేసి వేఁడుకొన్న-మాటలాడని వానికింత॥ ఆప॥
3. ఎన్ని దినములనాఁడు-నన్నుఁజూచి నాఁడవో।
యిన్ని నాళ్లు లేని ప్రేమ-యిప్పుడేల కలిగెరా॥ ఆప॥
4. మదన జనక నేఁడు నీదు-మనసు తీరిచెదరా।
ముదము మీఱ భుజంగరావు-సదయతఁ బాలింపఁ బోరా॥ఆప॥

---

## 6. హిందుస్థానీకమాచిరాగము. అటతాళము.

పల్లవి॥ తాళఁజాలరా-యిఁక నేఁ-దాళఁజాలరా।
జాలమేల వెన్నెలలరాజు వలరాజుఁ జేరెనిఁక॥ తాళ॥
1. చనుమానము చే-మనవి చేసినను।
మనమున నెన్నవు-మంచివాఁడవో॥ తాళ॥

2. సరసుఁడంచునిను-సరసకుఁబిలిచితిఁ।
గరుణఁజేసితాప-భరముతీర్పరా॥ తాళ॥

3. మదనుఁడుశరముల-పదనురానూరెడు।
నదనిదేకాఁగిటఁ-గదియింపఁగనను॥ తాళ॥

4. రాజనుతభుజంగ-రాయ కవిదేవ।
భూజమా! నీకీర్తి-రాజిల్లునిఁకభూమి॥ తాళ॥

---

## 17. హిందుస్థానీ భైరవిరాగము - అద్దాతాళము.

పల్లవి॥ సరసకురారా-సమయమిదేరా॥ సరస॥

1. పరిపరివిధములఁ-బ్రతిమాలుకొన్నను,।
చిర చిరలాడెదు-సరసుఁడవౌదురా॥ సరస॥

2. అరవిరిపానుపు-లమరిచితినిరా।
కురువముదవనము-కుదురుపఱచితిరా॥ సరస॥

3. బిగువగుగుబ్బల-పొగురనరవికెలు।
సగులఁగసాగెను-సెగలనుసైపరా॥ సరస।

5. మనవిచేకొనవేమి-మదనగోపాల।
ఘనమా! భుజంగరాయ-కవిరాజ పాలా॥ సరస।

---

## 18. బేహాగ్ రాగము: ఏకతాళము.

పల్లవి॥ లీలమఱువలేనే-వాని-లీల, మఱువలేనే॥

1. ఎలాగు తాళుదు-బాలామణి రో! నేఁడు।
చాలరతులచేత-సౌఖ్యముఁగూర్చిన॥

2. నిన్నటిరేయినా-కన్నులుమూసితాఁ।
దిన్నగానిలుమని-చన్నులఁజేఁబట్టు॥ లీల॥

3. దూరమునిల్వ-మారకేళికిటు।
చేరమనుచునా-జారపైటలాగు॥ లీల॥

4. తనయులవలెఁదన-దాసులఁజూచుచుఁ।
దనరభుజంగరావు-దాసునేలువాని॥ లీల॥

---

## 19. ముఖారిరాగము: ఆదితాళము.

పల్లవి॥ ఓవిరిబోఁడిరో-యోర్వఁగఁజాలనె।
కావవెనన్నుఁగూడి-ఘనరతులఁదేల్చి॥ ఓవిరి॥

1. చెమ్మగిల్లునీకు-చమ్మల నాయెదఁ।
గ్రుమ్ముచుఁగాఁగిలి-యిమ్మనివేఁడెద॥ ఓవిరి॥

2. కళలూరఁగనిఁకఁ-గామకేళినినా।
కలవరముడుపవే-కాంతరో! మ్రొక్కెద॥ ఓవిరి॥

3. లలనామణిరో-వలసినరతులఁ।
గలలోనినుఁగూడి-సొలయుచుంటినే॥ ఓవిరి॥

4. రాజబహదరువి-రాజిభుజంగ్రావు।
పూజలఁగైకొను-భూజనప్రియుఁడనే॥ ఓవిరి॥

---

## 20. బేహాగ్ రాగము - ఏకతాళము.

పల్లవి॥ పలుకఁడేమే చెలి-కలికిబోధనవిని॥ పలు॥

1. కలకాలమునీ-యలుకలెయాటను।
వలపులనవి-తలఁపులాయెఁగదె॥ పలు॥

2. వెన్నెలనాబిగి-చన్నులమోపుచు।
నున్నను నామోము-కన్నులఁజూడఁడె॥ పలు

3. విరిబంతులుపై-విసరినఁగాంతుఁడు।
మరునికేళిమాట-మనమునఁదల్పఁడె॥ పలు॥

4. రమణిరో! భుజంగ-రావునుతిపయి।
తమిసుమశయ్యను-దార్పఁగఁజూడఁడె॥ పలు॥

---

## 21. హిందుస్థానీ కాఫీరాగము-అటతాళము.

పల్లవి॥ బలె! బలె! ననుఁజేరి-బాసలుచేసి।
కలికిరో! నామాట-తలఁపఁడేరాఁడే॥ బలె॥

1. అత్తరువేలనే-అలగందమేలనే।
పొత్తుమఱచిపోయి-పురుషుఁడు రాఁడాయె।
చిత్తజుబారినేఁ-జేరితినేచెలి॥ బలె॥

•2. సారెకుఁబయ్యెద-జాఱఁదీయుచువాఁడు।
కూరిమి కౌఁగిటఁ-గోరెడువాఁడేడే।
మారు బారి నెటు-నోరుతునేచెలి॥ బలె॥

3. సన్మానముల నెంతో-సలుపుచున్నానాపై।
మన్మనోహరునకు-మనసేమిరాకపోయె।
మన్మథుచేఁతలెటు-మాన్పుదునేచెలి॥

4. రంగనాథుఁడుకవి-రాజభుజంగరావు।
మంగళనుతులన-న్మెచ్చిరాకున్నాఁడే।
యంగజుధాకకు-నాగుదునేచెలి॥ బలె॥

## 22. వసంతరాగము - రూపకతాళము.

పల్లవి॥ ఎంతకాంతమే-వ-సంతఋతు॥ వెంత॥
యింతిరో! యీకనులపండు-వెపుడుఁజూడమే॥ ఎంత॥

1. కలువలదొరరేయి-కాసెవెన్నెల।
చిలుకలుకోకిలలు-చేసెరొదల॥ ఎంత॥

2. మల్లెలుచేమంతులెల్ల-కొల్లలాయెనే।
చల్లనివాయువు వెద-చల్లసాగెనే॥ ఎంత॥

3. ఝుమ్మనుచుమీనులెంతో-సాగియుఁలీలలేఁ।
దుమ్మెదలుపూవులెల్లఁ-గ్రమ్మెనాబలే! ఎంత॥

4. ఇంతవింతయౌటవా-సంతకాలము।
కాంతుఁడౌభుజంగరాయ-కవినుతింపఁడే॥ ఎంత॥

---

## 23. కమాసురాగము: ఆదితాళము.

పల్లవి॥ వగపేలనే? -వలదనవే॥ వగ॥

1. పగవాఁడనే-పతిదూరెడు।
వగలాఁడికి-మగఁడేలనే॥ వగ॥

2. తరుణినాతోఁ-నగవుచేసె।
చిరునగవు-చెల్లదనవే॥ వగ॥

3. మానిసికొక-మాటనాడు।
[illegible] వగ॥

4. రహిఁ భుజంగ-రావునేలిన।
మహిమవిని-మతిరమ్మనవే॥ వగ॥

---

## 24. బేహాగ్ రాగము : ఏకతాళము.

పల్లవి॥ విరిశరమెటుసైతురా॥

1. మరుఁ-డురుషుధనుశర-ములనుబైఁగురిఁ-జొనిపికడు
నుర-మునఁగొలిపెచురు-కుమన॥ విరి॥

2. తలఁ-పులఁదనుపఁగల-వనుచునినువల-చితినిమదిఁ
గలఁ-పకురకవుఁగిలి-యిడర॥ విరి॥

3. మొగ-తనమెనాబిగి-చనులకవపొగ-రడఁగఁపకయ
సొగ-సులఁగులుకఁదగు-నటర॥ విరి॥

4. నతి-సలిపెదనుబ్రతి-మాలెదనుసతి-నేలినను
మతి-భుజంగరావునతి-పలువు॥ విరి॥

---

## 25. హిందుస్థానీ కాఫీరాగము. ఆదితాళము.

పల్లవి॥ రావటరా-రాతిరియింటికి॥ రావ॥

1. భూవలయమునను-బూఁబోఁడులులేరా।
యేవనితకైన-నీవిధికలదా॥ రావ॥

2. అవసరపడినీపయి-నాసచేసితినని।
చవుకగాఁజూడఁగా-నవునటరాయేరా॥

3. చలువపన్నీటితో-జలకమాడింతున।
గలసియీవేళ నా-కలవరముడుపరా॥ రావ॥

4. ఘనత-భుజంగరాయ-కవిపోషకుఁడవని।
వినతులఁజేసెద-వేగరారాయిఁక॥ రావ॥

---

## 26. బేహాగ్ రాగము : ఏకతాళము.

పల్లవి॥ రేప నెదవేమిరా-సామినా-[illegible] తెల్పరా॥

1. ఈపూటకైన నే-నోపలేరా సామీ! ।
రేపుమాపటికె-పోపోదానిఁజేర॥ రేప॥

2. ఒక్కనాఁడుండిన-మొక్క మొలచెనో ! ।
యక్కడనీకున్న-మక్కువ తెలిసెలే॥ రేప॥

3. పొందుకోరెదనీవా-సుందరిఁగూడిన।
యందమంటుననీ-యూపఁజేసియిఁక॥ రేప॥

4. అందము కాదుగో-విందా! భుజంగరావు।
వందనంబుల-నందుకొనుమిఁక॥ రేప॥

---

## 27. జంఝూటి రాగము : చాపుతాళము.

పల్లవి॥ ఏమిసేతు-నెటుల సైతు-నామనోహరా।
కాముఁవిరిశరమిటుననుఁ-గాసిచేసెరా॥ ఏమి॥

1. నీమనసునన్నుఁజూచి-నీఱుకాదేరా।
కోమలులనేఁచనింత-కోరికేలరా॥ ఏమి॥

2 కరముయౌవనంబిదేలీకుఁ-గట్టమిచ్చెద।
విరివిగానధరామృతమున-విందుచేసెద॥ ఏమి॥

3. ఆరమణివలెనిను నే-నాదరించెద।
కరుణఁజేసికఱవుతీరఁ-గౌఁగిలింపరా॥ ఏమి॥

4. సారెకుభుజంగరావు-సన్నుతించెరా।
మారజనకనామీఁద-మనసునిల్పరా॥ ఏమి॥

## 28. హిందుస్థాని కాఫీరాగము: ఆదితాళము.

పల్లవి॥ మాయచేసినాఁడే-చెలి-మాయచేసినాఁడే॥

1. వేయసాగెసుమ-సాయకుఁడస్త్రుల।
డాయవెతలుపేఁకఁ-దీయవె యనివాఁడు॥ మాయ॥

2. మాయవిపోరమై-జారినచెమటల।
నాయపవీవన-శేరబొమ్మనివాఁడు॥ మాయ॥

3. చానరోనిము పము-జామయితోఁచెనే।
కానుకఁదేఁబోదుఁ-గాదనకనివాఁడు॥ మాయ॥

4. ధరనుభుజంగరావు-దానునిఁబ్రోచిన।
సరసునిమాటలు-వరములౌ! బలెవాఁడే॥ మాయ॥

---

## 29. బేహాగ్ రాగము: ఆదితాళము.

పల్లవి॥ ఏరామోసపోయెద-నింతలోనే॥ ఏరా॥

1. దారిఁదప్పితివో-దానియిలుకాదురా॥
యోరవాఁకిటినాకె-యుంచిపవుండురా॥ ఏరా॥

2. పరిజేరినా మేను-తడవి మూచెదవు।
మరియాదదక్కదు-మతికోపవతియావె॥ ఏరా॥
3. ప్రొద్దైనఁజూడవు-పోకెళ్లుపోయెదు।
ముద్దులుకుడిచెను-మోమాటముంచదు॥ ఏరా॥
4. ననుజేరరాకురా-నమనంటఁబోకురా।
ఘనతభుజంగరావు-కవినుతివినఁబోరా॥ ఏరా॥

---

## 30. హిందుస్థానీ తోడిరాగము: అద్దాతాళము.

పల్లవి॥ ఏమిరామనోహరానా-కేమితోఁచదాయరా।
కాముబారిఁద్రోచినన్నే-భామఁగూడినావురా॥ ఏమి॥
1. పండువెన్నెలలువేసఁగి-మెండలయిమండెరా।
బొండుమల్లెపాన్పునిప్పుల-గుండముగనుండెరా॥ ఏమి॥
2. విన్నుఁగూడువేఁడుకమును-వన్నెయెఱుఁగనైతిరా।
విన్నుఁగానలేకపిదప-నన్నమెఱుఁగనైతిరా॥ ఏమి॥
3. సుందరిఁబ్రతిమాలితినీదు-పొందునాకుఁగూర్పరా।
యందమయినయిరవుమనకుఁ-బొందుపఱచినానురా॥ ఏమి॥
4. అల్ల వెపూఁబందిటికి-మెల్లనన్నుఁజేర్పరా।
చల్లఁగాభుజంగరావు-సరసుఁబ్రోచువల్లభా! ఏమి॥

---

## 31. ముఖారిరాగము: అటతాళము.

పల్లవి॥ సరసకత్తెయని-సకియవలలోఁబడ-సామి-నేనేమందురా॥
1. విరిబంతులచేముంచివి-సీములోననుంచి
మురిపించితేనెతో-మోఁచేయినాకించు॥ రస॥

2. మందులమారియా-మాయలాఁడిదాని-

పొందుపొాయ వేమిరా।

యందఱివినహరి-యుల్లరవాఁడనె।
సుందరాంగివలపు-సూదిమొనకొలుపు।

3. పాటలాధరికి నే-పాటిప్రేమకలదో-

మాటికిలంచమురా।

కూటమిఁక నీకుఁ-గూడదు మాఁడుమా।

రాటఁబెట్టిబల్మి-రాటమునొనరించు॥

4. మాటికిమాటికి నిన్ను-మమతఁజూపుమన్న-

నేఁటికిదయరాదురా॥

మాటికిశ్రీ వెలయు-మంత్రిప్రగడరాజ।

కోటిభుజంగరాయని-బోటిగుణముడుఁగు॥

---

## 32. అమీరుకల్యాణిరాగము - అద్దాతాళము.

పల్లవి॥ ఏమిసేతురా-నామనోభవా॥

1. ఏమొకాని నిన్ను-నేమఱుతునన్న।
నామనమునందు-నాటియుంటివిరా॥

2. మలయసమీరము-వడగాలియైతోఁచె।
చలువలపన్నీరు-చిలువలవిసమయ్యె॥

3. మానిశరముల-బారికిఁబాల్పడఁ।
గూరిచినావిధి-క్రూరతసూపెరా॥

4. మహితభుజంగ-మాన్యకవిపాలా!।
మహిమతెలిసెరా-మాటలాడరారా॥